క్లుప్తంగా

రేపు పీటీఎంకు కలెక్టర్ రాక

పెద్దతిప్పసముద్రం: జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ ఈ నెల 13న స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేస్తారని ఎంపీడీఓ గిరిధర్‌రెడ్డి, తహసీల్దార్ విద్యాసాగర్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ వస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం కోసం అన్ని శాఖల జిల్లా అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

వాలీబాల్ జట్టుకు ఎంపిక

తంబళ్లపల్లె: ఉమ్మడి చిత్తూరుజిల్లా వాలీబాల్ జట్టుకు స్థానిక గిరిజన బాలుర రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి సుదర్శన్‌నాయక్ ఎంపికైనట్లు పీఈటీ దేశ్‌ముఖ్ తెలిపారు. ఎస్వీయూ యూనివర్సిటీ క్యాంపస్‌లో 9వ తేదీ అండర్-19 వాలీబాల్ బాల,బాలికల జట్టు ఎంపిక జరిగింది. ఇందులో సుదర్శన్ నాయక్ ప్రతిభ చాటి జిల్లా వాలీబాల్ బాలురజట్టులో స్థానం దక్కించుకున్నాడు. ఎంఈవోలు త్యాగరాజు, నాగసుబ్బరాయుడు, వార్డెన్ కన్నయ్యలు అభినందించారు.

ఆదాయం పెంచేందుకు కృషి చేయాలి

మదనపల్లె సిటీ: ఆర్టీసీ సిబ్బంది ఆదాయం పెంచేందుకు కృషి చేయాలని ఆర్టీసీ-1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం డిపో కార్యాలయంలో కెఎంపిఎల్ తక్కువ వచ్చిన డ్రైవర్లకు అవగాహన కల్పించారు. డ్రైవర్లు వాహనం నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏడీఎం రేవతి, సిబ్బంది పాల్గొన్నారు.

చెంబకూరులో భూసర్వే

రామసముద్రం: మండలంలోని చెంబకూరు గ్రామ పంచాయతీలో రీసర్వే సందర్భంగా డ్రోన్‌తో భూసర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్వో శేఖర్ మాట్లాడుతూ సమగ్ర భూసర్వేలో దేశంలోనే ఆంధ్రా రాష్ట్రం ఒక దిక్సూచిగా నిలవాలని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షించారని తెలిపారు. భూ రికార్డులను ఎవరు అవకతవకలు చేయకుండా ఉండాలని సూచించారని తెలిపారు. కార్యక్రమంలో డ్రోన్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు లేని సమాజానికి శ్రీకారం

తంబళ్లపల్లె: రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించి సమస్యలు లేని సమాజంగా తీర్చిదిద్దేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగమే పల్లెబాట కార్యక్రమాని పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డిలు తెలిపారు. సోమవారం పరసతోపు పంచాయితీలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కొన్ని సమస్యలు సంబంధిత అధికారుల ద్వారా అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం మిథున్‌రెడ్డి జన్మదినంలో భాగంగా ఏటిగడ్డ పల్లెలో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎంపీడీఓ సురేంద్రనాథ్, ఎంపీటీసీ సభ్యులు కరీమ్, సరోజమ్మ, నాయకులు శ్రీనివాసులు, నరసింహనాయుడు, రామూర్తి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

వాల్మీకిపురం: రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఆర్‌బీకే చైర్మన్ నీళ్లభాస్కర్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్‌బీకే కార్యాలయంలో రాయితీపై ఉలవల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వలన వేరుశనగ పంట సాగు చేయలేని రైతులకు ప్రత్యామ్నాయ పంటగా ఉలవలను 80 శాతం సబ్సిడీతో అందిస్తున్నామన్నారు. ఉలవల పూర్తి ధర క్వింటాల్‌కు రూ.10,800 కాగా రైతు కేవలం రూ.2160 చెల్లిస్తే సరిపోతుందన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని, రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, మొబైల్ తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ వాణిశ్రీ, ఏవో హేమలత, సింగల్ విండో అధ్యక్షులు శ్రీధర్‌రాయల్, డైరెక్టర్ నరసింహా రెడ్డి, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, నాయకులు మహబూబ్‌బాషా, రాయుడు, ఆర్‌బీకే సిబ్బంది కదిరమ్మ, నూర్ అహ్మద్, రైతులు పాల్గొన్నారు.

వైభవంగా రాతిస్తంభ ప్రతిష్ట

గుర్రంకొండ: మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో వెలసిన రెడ్డెమ్మతల్లి ఆలయంలో స్తంభ స్థాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో రూ.1.25 కోట్లతో అమ్మవారి ఆలయ జీర్ణోద్ధరణ పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆలయంలో కొత్తగా 16 శిల్పాలతో కూడిన స్తంభాలను ఏర్పాటు చేయనున్నారు. ఈనేపథ్యంలో సోమవారం అమ్మవారి ఆలయంలో నూతనంగా రాతిస్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ప్రధాన అర్చకులు శ్రీరాములురెడ్డి, అర్చకులు ఆనందరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆయిషాను ఆదర్శంగా తీసుకోవాలి

మదనపల్లె సిటీ: పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలలో ప్రతిభను కనపరచి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన ఆయిషాను ఆదర్శంగా తీసుకోవాలని మదనపల్లె డీవైఈఓ క్రిష్ణప్ప విద్యార్థులను కోరారు. సోమవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయిషాకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

అభివృద్ధి ప్రదాత పీవీ మిథున్‌రెడ్డి




ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా, మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి ఆధ్వర్యంలో రక్తదానం

- ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు
- సేవాకార్యక్రమాలతో అభిమానాన్ని చాటుకున్న నాయకులు

మదనపల్లె : వైఎస్సార్ సీపీ లోక్‌సభపక్షనేత, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత అని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. సోమవారం ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పండుగ వాతావరణంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన ఎంపీ జన్మదిన వేడుకలకు నిమ్మనపల్లె, రామసముద్రం, మదనపల్లె మండలాలు, మున్సిపాలిటీ నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి ఎంపీ మిథున్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిన్నవయస్సులోనే రెండుపర్యాయాలు అధిక మెజారిటీతో ఎంపీగా లోక్‌సభకు ఎన్నికై ఎంపీ మిథున్‌రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు. మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధిలో ఎంపీ మిథున్‌రెడ్డి కృషి, సహకారం మరువలేనిదన్నారు. యువతకు ఎంపీ మిథున్‌రెడ్డి రోల్ మోడల్ అని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాల సాధన దిశగా ప్రయత్నించాలన్నారు. అలాగే మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వార్డు కౌన్సిలర్లతో కలిసి కేక్ కట్‌చేశారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకావెంకటాచలపతి ఆధ్వర్యంలో నిమ్మనపల్లె సర్కిల్ నుంచి యువకులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఆస్పత్రిలో కేక్‌కట్‌చేసి, అభిమాన నాయకుడి జన్మదినం సందర్భంగా రక్తదానం చేశారు. జిల్లా ఆస్పత్రిలో రక్తం అవసరమైన పేదలకు అందజేయాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది రక్తదానం నిర్వహిస్తున్నట్లు వైస్‌చైర్మన్ జింకాచలపతి చెప్పారు. మార్కెట్‌యార్డులో చైర్మన్ తట్టిశారదమ్మ, డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి, రైతులకు అన్నదానం నిర్వహించారు. రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ దండాలరవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వరాల ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేసి అనాథశరణాలయంలో పిల్లలకు అన్నదానం నిర్వహించారు. వెలుగు ప్రత్యేక పాఠశాల, వృద్ధాశ్రమంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి పాల్గొన్నారు.

కనిపించని టీడీపీ బంద్ ప్రభావం



మదనపల్లె: బస్టాండ్‌లో తెరచి ఉంచిన టీడీపీ నాయకుడి హోటల్



గుర్రంకొండలో యథావిధిగా తిరుగుతున్న ఆర్టీసీ బస్సులు, ఆటోలు

- చంద్రబాబు అరెస్ట్‌పై జనం నుంచి స్పందన కరువు
- యథావిధిగా కొనసాగిన ప్రజాజీవనం
- తెరచుకున్న టీడీపీ నాయకుల హోటళ్లు, దుకాణాలు

మదనపల్లె : స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్ట్...రిమాండ్ మీద రాజమండ్రి సెంట్రల్‌జైలుకు తరలించడంపై తెలుగుదేశం పార్టీ ఇచ్చిన బంద్ ప్రభావం కనిపించలేదు. నియోజకవర్గ వ్యాప్తంగా యథావిధిగా ప్రజా జీవనం కొనసాగింది. టీడీపీ బంద్ పిలుపును ప్రజలు అసలు పట్టించుకోలేదు. చంద్రబాబు అరెస్ట్‌పై జనం నుంచి స్పందన కరువైంది. సోమవారం వేకువజామున ఎప్పటిలాగానే అన్ని దుకాణాలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు తమ కార్యకలాపాలను కొనసాగించాయి. ఆర్టీసీ, ప్రైవేట్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఆటోలు నడిచాయి. అయితే ముందస్తు జాగ్రత్తగా.. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పోలీసులు బందో బస్తు ఏర్పాటుచేశారు. తెలుగు తమ్ముళ్లు రోడ్డుపైన కనిపించలేదు. మదనపల్లె టీడీపీ ప్రధాన నాయకులు అంగళ్లులో చంద్రబాబు పర్యటన సందర్భంగా జరిగిన అల్లర్లకు సంబంధించి నమోదైన కేసులో నిందితులుగా ఉండటంతో పరారీలో ఉన్నారు. దీంతో టీడీపీ ఇన్‌చార్జ్ దొమ్మలపాటి రమేష్ కుమారుడు యశస్విరాజ్ పార్టీ పెద్దల ఒత్తిడి మేరకు నిరసన తెలిపేందుకు ప్రయత్నించారు. 144 సెక్షన్ అమలులో ఉన్న కారణంగా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. నిమ్మనపల్లె సర్కిల్‌లో టీడీపీ బంద్‌కు మద్దతుగా జనసేన నాయకులు గంగారపు రాందాస్ చౌదరి, జంగాలశివరాంలు నిరసన తెలిపేందుకు ప్రయత్నించడంతో బంద్‌కు అనుమతి లేనందున వన్‌టౌన్ సీఐ మహబూబ్‌బాషా వారిని అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మండలంలోని వలసపల్లెలో రోడ్డుమీద మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపేందుకు టీడీపీ నాయకులు ప్రయత్నిస్తే వారిని పోలీసులు చెదరగొట్టారు. బీజేపీ నాయకులు టీడీపీ బంద్‌లో పాల్గొనడం లేదని ముందుగానే ప్రకటించడంతో ఆ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. బెంగళూరు బస్టాండ్‌లో టీడీపీ మైనారిటీ నాయకులు, మాజీ సర్పంచ్ పఠాన్‌ఖాదర్‌ఖాన్‌కు చెందిన తాజ్ హోటల్ ఎప్పటిలాగానే యథావిధిగా కార్యకలాపాలను కొనసాగించింది.

ములకలచెరువు/ పెద్దతిప్పసముద్రం: ములకలచెరువు మండలంలో సోమవారం బంద్ ప్రభావం కనిపించలేదు. ఆర్టీ బస్సులు యథావిధిగా నడిచాయి. దుకాణాలు సైతం తెరుచుకొనే ఉన్నాయి. ముందస్తుగా పోలీసులు మండలానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్టు చేశారు. మండల కేంద్రంలో పోలీస్‌పికెటింగ్ నిర్వహించారు. పెద్దతిప్పసముద్రం మండలంలో బంద్ ప్రభావం ఎక్కడా కనిపించలేదు. బస్సులు,వాహనాలు యథావిధంగా నడిచాయి. దుకాణాలు, టీ హోటళ్లు ఎక్కడా మూతబడలేదు.

గుర్రంకొండ: గుర్రంకొండలో టీడీపీ పిలుపు నిచ్చిన రాష్ట్రబంద్‌కు స్పందన కరువైంది. సోమవారం టీడీపీ బంద్ నేపథ్యంలో ఎక్కడా సాధారణ ప్రజల జీవనానికి అంతరాయం కలగలేదు. ఉదయం నుంచి ఆర్టీసీ, ప్రయివేట్ బస్సులు యథేచ్ఛగా తిరిగాయి. బస్టాండులో దుకాణాలు, ఇతర వాణిజ్య సముదాయాలు తెరుచుకొని వ్యాపార కలాపాలు సాగించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగలేదు. పలుచోట్ల విద్యాసంస్థలు కూడా యథావిధిగా నడిచాయి. మండలంలోని 15 గ్రామాల పరిధిలో ఎక్కడ కూడా టీడీపీ బంద్ ప్రభావం గానీ, నాయకులు నిరసనలు జరగకపోవడం గమనార్హం. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ఎస్‌ఐ దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

విస్తృతంగా సేవా కార్యక్రమాలు

వాల్మీకిపురం: ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక పంచాయతీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ చింతల శివానంద రెడ్డి, సర్పంచ్ గంగులమ్మ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పీలేరు నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. పారిశ్రామికంగా పీలేరును అభివృద్ధి చేసేందుకు మిథున్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండలంలోని చింతపర్తిలో ఏపీ ఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.

పెద్దమండ్యం: పెద్దమండ్యం బస్టాండ్ కూడలిలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ గుర్రం రమేష్, మాజీ ఎంపీపీ పి. ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచారు. సర్పంచులు సోదనపల్లె బాషా, కె. విశ్వనాథరెడ్డి, కె.విశ్వనాథ్, ఎంపీటీసీలు ఎం. జయరామ్,గీత పాల్గొన్నారు.

బి.కొత్తకోట: ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక జ్యోతి బస్టాండ్‌లో మాజీ ఎంపీపీ పాగొండ ఖలీల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉర్దూ జెడ్పీ హైస్కూల్‌లో కేక్ కట్ చేసి పిల్లలకు పంచి పెట్టారు. మండల కన్వీనర్ ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ రామచంద్ర, సర్పంచ్‌లు గిరిజ, రఘునాథ్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు సుబ్బరాయప్ప, కోఆప్షన్ నాసిర్, సల్మాన్, సాబూ, సద్దాం పాల్గొన్నారు. దిగవ బస్టాండ్‌లో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాలిక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పెద్దతిప్పసముద్రం: స్థానిక బస్టాండ్‌లో సోమవారం ఎంపీ, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బాణా సంచాలు పేల్చిన అనంతరం కేక్ కట్ చేసి పలువురికి పంచి పెట్టారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. మహమూద్, డ్రిప్ రమణ, కేవీ రమణ, ధనలక్ష్మి, కార్యం చంద్ర, సుబ్బిరెడ్డి, నాగార్జునరెడ్డి, కొట్టె మల్లి, భాస్కర్ నాయుడు, మహబూబ్‌బాషా, సాదిక్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పీలేరులో రక్తదాన శిబిరం

గుర్రంకొండ: మండలకేంద్రంలో ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకొన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పెద్ద ఎత్తున కేక్ కట్ చేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జెడ్పీటీసీ సద్రీన్ ముక్తియార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఆర్బీకే చైర్మన్ జయచంద్రారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు నక్కాచంద్రశేఖర్, మండల సచివాలయల కన్వీనర్ నాగేంద్ర, హౌస్‌ఫెడ్ చైర్మన్, కార్యదర్శులు నక్కాగోపి, గయాజ్ అహ్మద్, మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, మాజీ ఎంపీపీ జమీర్‌ఆలీఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గణేష్,రామిరెడ్డి, నక్కామధు, సిమెంటు మురాషా,రమేష్, శేఖర్ పాల్గొన్నారు.

కురబలకోట: ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి నేటి తరం నాయకులు, యువతకు ఆదర్శ ప్రాయుడని కురబలకోట జడ్పీటీసీ బైసాని జ్యోతి, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ బి.దస్తగిరి అన్నారు. కొండతూర్పులో సోమవారం పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.

నిమ్మనపల్లె : మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో ఎంపీ పీవి.మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ రమణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రామసముద్రం: రామసముద్రం మండలంలో సోమవారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలోఎంపీపీ కుసుమకుమారి , జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు కృష్ణారెడ్డి , కన్వీనర్ భాస్కర్‌గౌడు, సింగిల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అలాగే నరసాపురంలో మండల బీసీ సంఘం అధ్యక్షులు తిమ్మయ్య, గ్రామస్తుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

కలకడ : పేదల పెన్నిధి ఎంపీ మిథున్‌రెడ్డి అని ఎంపీపీ శ్రీదేవి, సింగల్‌విండో అధ్యక్షులు వెంకట్రమణ రెడ్డి(బాబురెడ్డి), కమలాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీ జన్మదినం పురస్కరించుకుని కలకడ మూడురోడ్లు కూడలి, ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో కేక్‌కట్‌చేసి, అన్నదానం చేశారు.

పీలేరు : ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జూనియర్ కళాశాల వద్ద జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో, పంచాయతీ మిట్టన మునీర్ ఆధ్వర్యంలో, నాలుగు రోడ్ల కూడలిలో సునీల్‌కుమార్‌రెడ్డి, కడప రోడ్డులో చైతన్యరెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్‌లు కట్‌చేసి పంచిపెట్టారు. అలాగే అన్నదానం ఏర్పాటు చేశారు. ప్రభుత్వాస్పత్రిలో ఏపీ టూరిజం కౌన్సిల్ మెంబర్ షాకీర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం పరితపించే ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

కలికిరి: ఎంపీ పీవీ మిథున్ రెడ్డి జన్మదిన వేడులను సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ నూర్జహాన్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 60 మంది వైఎస్సార్‌సీపీ యువత పాల్గొని రక్తదానం చేశారు. ఎంపీటీసీ సభ్యుడు భోగేష్, ముస్లిం జేఏసీ వ్యవస్థాపుడు హనీఫ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన కేక్ ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.





గుర్రంకొండ : రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ, కలకడలో అన్నదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కలికిరిలో రక్తదానం చేస్తున్న యువత

పంచలోహ త్రిశూలం వితరణ

తంబళ్లపల్లె: మల్లయ్యకొండపై వెలసిన శ్రీభ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయానికి పంచలోహ త్రిశూలం వితరణగా ఇచ్చారు. తంబళ్లపల్లె రిటైర్డ్ టీచర్ అరుణకుమారి భర్త ప్రభాకర్‌రావు దంపతులు సుమారు రూ.9వేల విలువగల త్రిశూలం సోమవారం సంప్రదాయ బద్ధంగా మల్లయ్యదారులు శారదయ్య, భద్రయ్య, చినమల్లయ్యలు నల్లటి వేషధారణతో ఢమరుకం వేయిస్తూ పిల్లనగ్రోవి వాయిస్తూ శివనామస్మరణతో ఊరేగింపు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మల్‌రెడ్డి, ఈవో రమణ, పూజారి ఈశ్వరప్పలకు అందజేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వారి దాతృత్వాన్ని ధర్మకర్త ప్రభాకర్‌రెడ్డి, కళాకారులు గంధర్వరెడ్డి అభినందించారు.

అభివృద్ధిలో రాష్ట్రం ఆదర్శం

కేవీపల్లె : అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఇతర రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలుస్తోందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని కేవీపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో గుర్రెడ్డిగారిపల్లె, తూర్పు హరిజనవాడ, నక్కలదిన్నెవడ్డిపల్లె, పసలమంద, దిగువగొల్ల తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి ఆయా కుటుంబాలకు అందిన పథకాలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి తాగునీటి సమస్య, విద్యుత్ స్తంభాలు, సీసీ రోడ్లు, భూ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు

ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు కేవీపల్లెలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, నాయకులు వెంకటరమణారెడ్డి, గజ్జెల శీన్‌రెడ్డి, సి.కె. యర్రమరెడ్డి, సుధీర్‌రెడ్డి, పొత్తపు సతీష్‌రెడ్డి, దినేష్‌రెడ్డి, చిన్న యర్రమరెడ్డి, శ్రీనివాసులు, మోహన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రామకొండారెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

కేవీపల్లె : మండలంలోని కేవీపల్లె పంచాయతీ నక్కలదిన్నె వడ్డిపల్లెకు చెందిన పలువురు యువకులు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో 50 మందికి పైగా వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ములకలచెరువు: రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎంపీపీ సాయిలీలా, సర్పంచు మంజులా, ఎంపీటీసీ రేష్మా అన్నారు. సోమవారం మండలంలోని పాతములకలచెరువు పంచాయతీలో ప్రజాప్రతినిధులు, అధికారులు పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలు ప్రజలు విన్నవించడంతో సమస్యలు పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. పాతములకలచెరువులో ఏర్పాటు చేసి సీసీ రోడ్ల శిలాఫలకాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. అనంతరం పాతములకలచెరువు నూతన సచివాలయాన్ని ప్రారంభించారు. సింగిల్‌విండో చైర్మన్ గౌరీశంకర్‌రెడ్డి, నాయకులు రెడ్డెప్పరెడ్డి, సిద్దారెడ్డి, రామనాథం, యర్రగుడి రవిశేఖర్‌రెడ్డి, ఉమామహేశ్వర్, విశ్వనాథ్, రఫీ, చాంద్‌బాషా పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు